రాగం: వసంత

తాళం: ఆది

కలశాపురముకాడ కందువ సేసుకొని
అలరుచున్న వాడు హనుమంతరాయడు

1. సహజాన నొకజంగ చాచి సముద్రము దాటె
మహిమ మీరగ హనుమంతరాయడు
ఇహమున రాముబంటై ఇప్పుడూ నున్నవాడు
అహరహమును దొడ్డ హనుమంతరాయడు

2. వదలని ప్రతాపాన వాయుదేవు సుతుడై
మదియించినాడు హనుమంతరాయడు
చెదరక యేపొద్దు వేంకటేశువాకిట
నదె కాచుకున్నాడు హనుమంతరాయడు